


# నవభూమి

## జిల్లా అనుబంధం

27 నవంబర్,2024 బుధవారం | పేజీలు:8

www.epaper.navabhoomi.in


### మున్సిపల్ కాంప్లెక్స్‌ల్లో

# అదే గ'లీజు'



**ఒంగోలు, (నవభూమి)**ఒంగోలు నగరపాలక సంస్థకు చెందిన దుకాణ సముదాయాల్లో గ'లీజు' పర్వం కొనసాగుతోంది. సబ్ లీజుల పేరిట కొందరు దందా చేస్తుండటంతో కార్పొరేషన్ ఆదాయానికి కోట్ల రూపాయల్లోనే నష్టం వాటిల్లుతోంది. రెవెన్యూ సెక్షన్ గూడుపుఠాణీ కారణంగా కొద్దిమొ త్తంలో అద్దె రూపంలో చెల్లిస్తున్న లీజుదారులు ఆపై వాటిని మార్కెట్ ధరకు మించి అధిక అద్దెలు వసూలు చేసుకుంటున్నారు. కార్పొరేషన్‌లో పలుకుబడి గలిగిన వ్యక్తులు ఏళ్ల తరబడి షాపింగ్ కాంప్లెక్స్‌లలో తిష్ఠవేసి ఉన్నారు. వేలల్లో అధికారులకు అద్దెలు చెల్లిస్తూ, లక్షల్లో ఆదాయాన్ని పొందుతున్నారు. కొందరైతే నామమాత్రపు అద్దెను సైతం చెల్లించడం లేదు.ఇటీవలి వరకు కొనసాగిన కొందరు ఆర్‌ఐలు చేతివాటం చూపి, ఉదాసీనంగా వ్యవహరించడం, గడువు ముగిసిన వాటికి తిరిగి వేలం వేయకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగానే గండిపడింది.ఏళ్లతరబడి అవే అద్దెలు కార్పొరేషన్ నిబంధనల ప్రకారం 56 జీవో అమలు కావాల్సి ఉంది. అర్హులైన వారికి మాత్రమే షాపులు కేటాయించడంతోపాటు, మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌కు సమీపంలోని ప్రైవేటు వ్యాపార షాపుల అద్దెలను పరిగణనలోకి తీసుకుని వాటిపై పదిశాతం అదనంగా అద్దెలు వసూలు చేయాలి. మూడేళ్లకొకసారి మరో పదిశాతం పెంచుతూ రెన్యువల్ చేయాల్సి ఉంది.ఆదాయానికి నష్టం వాటిల్లే క్రమంలో లీజు రద్దు చేసి, తిరిగి వేలం నిర్వహించవచ్చు. నగరపాలక సంస్థలో రెవెన్యూ అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయి సొంత ఆదాయంపైనే దృష్టిసారిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో లీజుదారులు ఆడింది ఆట పాడింది పాట మారింది. బినామీలు చొరబడి, ప్రభుత్వ దుకాణాలపై పెత్తనం చేస్తూ ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారు.ఏడాదికి రూ.2కోట్ల రాబడి అమరజీవి షాపింగ్ కాంపెక్స్‌లో 25, టీఎల్ఎన్ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో 12, అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో కాంప్లెక్స్‌లో 24, జయరామ్ సెంటర్‌లో 3, లాయరుపేటలో 40, ఘోష ఆసుపత్రి వద్ద 15, దామోదర సంజీవయ్య కూరగాయల మార్కెట్‌లో హోల్‌సేల్ దుకాణాలు 69, రిటైల్ షాపులు 123 ఉన్నాయి. అదే కాంప్లెక్స్‌లో పండ్ల వ్యాపారులుకు 38, పూల వ్యాపారులకు 28 షాపులను అధికారుల కేటాయించారు. మాంసాహార విక్రయాలకు చేపల మార్కెట్‌కు 25, మాసం మార్కెట్ 25, బేకరీ 1, క్యాంటీన్ 1 చొప్పున కేటాయించారు. గాయత్రి టైర్స్, ఈఆర్ఓ కార్యాలయం, బీసీ బాలికల వసతి గృహాన్ని అద్దెకు కేటాయించారు. గృహ యజమానుల నుంచి ముక్కుపిండి మరీ పన్నులు వసూలు చేసే అధికారులు ప్రభుత్వ బకాయిలపై మాత్రం ఉదాసీనత చూపుతున్నారు. ఏళ్లతరబడి కార్పొరేషన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం నేటికి కొనసాగడమే కారణం అని విమర్శలు ఉన్నాయి. దీంతో రూ.కోట్ల రూపాయల విలువ చేసే మునిసిపల్ ఆస్తులు ఉచితంగానే అనుభవిస్తున్న ఆయా దుకాణాల యజమానులను కార్పొరేషన్ అధికారులు ఏం చేయలేకపోతున్నారు. కాగా మున్సిపల్ కాంప్లెక్స్‌ల అద్దెలతో ఇప్పటివరకు దాదాపు రూ.2కోట్ల మేరకే ఆదాయం వస్తోంది. ప్రస్తుత ధర ప్రకారం తిరిగి వేలం నిర్వహించి అద్దెలు పెంచితే ప్రస్తుతం ఏడాదికి రూ.5కోట్లకుపైనే ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఆర్థిక వనరుల పెంపుపై పాలకులు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

### ఆ ఉద్యోగస్తులే అంబేద్కర్

# నివాళి అర్పించారు



**ఉప్పలగుప్తం (నవభూమి)**ఉప్పలగుప్తం మండలం ఎమ్మార్వో పక్కన ప్రాంగణంలో ఉన్న జిఎంసి బాలయోగి పార్కులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎంతో పవిత్రమైన మండల హెడ్ కోటర్ పేరు కలిగిన అంబేద్కర్ విగ్రహానికి రాజ్యాంగ ఆమోదించిన రోజున అటు రాజకీయ నాయకులు కుల నాయకులు విగ్రహానికి పూలమాల వెయ్యలేదు విచిత్రంగా మారింది. ఎన్నికల సమయంలో కుల నాయకుల రాష్ట్ర ప్రభుత్వాలు ఏవన్నా జీవో తీస్తే ఆ కులాలకు, ఆ రాజకీయ ఆ పార్టీకి చెందిన నాయకులకు ఏమన్నా అన్నప్పుడు కనీసం ముగ్గురైన వచ్చి దండ వేసి వెళ్తారు రాజ్యాంగ దినోత్సవం రోజున అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహం దండ చేయడం నివాళులర్పించడం గుర్తులేదు వినతి పత్రాలు సమర్పిస్తారు కొందరు దండలు వేస్తారు అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో జరిగినప్పుడు ఉద్యోగస్తులు దండ వెయ్యడానికి వెళ్తే వేసి చూడవలసి వస్తుంది ఎప్పుడు కూడా అంబేద్కర్ ఏ కార్యక్రమం వచ్చినా ఉద్యోగస్తులు మాత్రం కలిసిమెలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు మంగళవారం నవంబర్ 26 రాజ్యాంగ నిర్మాత దినోత్సవం రోజున తమ ఉద్యోగాలకు రక్షణ కల్పించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఏప్పుడు మేము రుణపడి ఉంటామని ఆయన స్ఫూర్తి మాకు నిదర్శనమని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ మండల అధికారి వి .రాజమణి శేషగిరిరావు, నూకపెయ్యి గంగాధర్ రావు, రవీంద్ర బాబు, కే. వెంకటేశ్వరరావు, ఎల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు నివాళు లర్పించారు

### మొక్కు తీర్చుకున్న

# టిడిపి,జనసేన కూటమి నాయకులు



2

### సామాజిక మార్పులో

# జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం



2

## గోపన్న పాలెంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం





**దెందులూరు.నవంబరు 26 నవభూమి** శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ కళాశాల గోపన్నపాలెం లో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలను శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ నతానియల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్ నతానియల్ అధ్యక్షత వహించి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను దాని నిర్మాణానికి పాటుపడిన మహోన్నత వ్యక్తులు అయినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వారి యొక్క బృందాన్ని స్మరించారు. ప్రభుత్వం అనేది శరీరమైతే రాజ్యాంగం ఆత్మ లాంటిదని ప్రభుత్వాలకు దిశా నిర్దేశాలు చూపించేది రాజ్యాంగం అని వివరించారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం ఒక సంక్లిష్టమైన రాజ్యాంగం అని దీన్ని నిర్మించడానికి ఎంతో కృషి చేశారని తెలియపరిచారు. విద్యార్థినీ విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ దిలీప్ కుమార్ సొంగా మరియు డాక్టర్ రతన్ బాబు మరియు సాయి కోటి పాల్గొన్నారు.

## కొవ్వలిలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**దెందులూరు.నవంబరు 26 నవభూమి** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించడమైనది. తదుపరి రాజ్యాంగ ప్రవేశికను చదివి అందరిచేత చెప్పించడం జరిగింది.రాజ్యాంగ విశిష్టత,రచనకుపడిన శ్రమ, ఆనాటి మేధావుల గొప్పతనాన్ని ఉపాధ్యాయులు శ్రీ సత్యనారాయణ, శ్రీ ఎం నాగరాజు, కే వరప్రసాద్, శ్రీ ఆర్ శ్యాంసుందర్ చక్కగా వివరించారు. ముగ్గురు విద్యార్థులు అంబేద్కర్ వేష ధారణలో రావడం అందరినీ ఆకట్టుకుంది.విద్యార్థులు నలుగురు రాజ్యాంగ విశిష్టతను గురించి తెలియజేయగా ఇద్దరు చిన్నారులు అంబేద్కర్ జీవితంపై మంచి పాటలు పాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ శ్రీ బీద గణేష్ కుమార్ గారు, టీడీపీ నాయకులు శ్రీ కసుకుర్తి రామకృష్ణ పాల్గొన్నారు. హెచ్ ఎం శర్మ అధ్యక్షుస్థానంలో ఉండి కార్యక్రమమును నిర్వహించడం జరిగింది.



### నాగ వీరాంజనేయులు స్వామి ఆలయంలో మొక్కు తీర్చుకున్న

# టిడిపి,జనసేన కూటమి నాయకులు

- చింతమనేని భారీ గెలుపుపై నాగ వీరాం జనేయ స్వామికి మొక్కు తీర్చుకున్న కూటమి నాయకులు

**దెందులూరు నవంబర్ 26 నవభూమి** అన్ని రకాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమి చెంది ఆంధ్రప్రదేశ్లో టిడిపి కూటమి గెలుపొందడంతో పాటు దెందులూరు శాసనసభ్యులుగా చింతమనేని ప్రభాకర్ భారీ మెజార్టీతో గెలవాలని మొక్కుకున్న తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులు మంగళవారం మొక్కు చెల్లించుకున్నారు.2024 ఎన్నికల్లో దెందులూరు నియోజకవర్గం నుంచి కూటమిలో భాగంగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన ఉమ్మడి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా గోపన్నపాలెం లోని నాగ వీరాంజనేయ స్వామి వారికి మొక్కు తీర్చుకుంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులు బజారు గణేష్, ఏనుగు కేబుల్ శ్రీను, పూజారి శ్రీనివాస్. మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమములో ఈ సందర్భంగా దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. గ్రామ మాజీ సర్పంచ్ మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లుబాబు) గోపన పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,చింతా సుబ్బారావు,. గ్రామ మాజీ సర్పంచ్ బూత్ ఇన్చార్జ్ మరగాని సత్యనారాయణ, జనసేన నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు లు స్వామివారికి 116 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముప్పాళ్ళ గోపి, అచ్చారావు, జోగులు , తెలుగుదేశం పార్టీ నాయకులు తోట రామకృష్ణ,ప%శీ%డు. కొలంటీ భవానీ ప్రసాద్.తెలుగు యువత నాయకులు బొర్రా చందు. తదితరులు పాల్గొని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి మొక్కు చెల్లించుకున్నారు.





### సామాజిక మార్పులో

# జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్య

**దెందులూరు నవంబర్ 26 నవభూమి** తమ కుటుంబాల కన్నా సమాజం కోసమే ఎక్కువ సమయం కేటాయించడం జర్నలిస్టుల నిబద్ధతకు నిదర్శనం మని వన సమారాధన వంటి కార్యక్రమాల ద్వారా మానసిక వత్తిడిని జర్నలిస్టులు అధిగమించవచ్చని నిస్వార్థంగా సమాజ సేవ చేసే జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని దెందులూరు శాసనసభ్యులు చింతామణిని ప్రభాకర్: జర్నలిస్ట్ సంఘ నాయకులతో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యానించారు. నియోజకవర్గం లోని దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ని ఆంధ్రపదేశ్ యునియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం ఏలూరు జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈనెల 27 వ తేదీన ఏలూరులో జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు, దెందులూరు నియోజకవర్గాలకు చెందిన జర్నలిస్టుల కార్తీక వన సమారాధన కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ సామాజిక సేవలో అహర్నిశలు శ్రమించే జర్నలిస్టుల కృషి ఎంతో అభినందనీయమని, ఎంతోమంది జర్నలిస్టులు తమ కుటుంబం కన్నా సమాజ శ్రేయస్సు కోసమే ఎక్కువ సమయం గడుపుతుంటారని అది విధి నిర్వహణ పట్ల వారి నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. వార్తలను సకాలంలో సేకరించి, వాస్తవాలు పరిశీలించి, సవివరంగా వివరించి, విశ్వసనీయ సమాచారాన్ని ప్రజలకు చేరవేయటలో తమ విధి నిర్వహణలో భాగంగా జర్నలిస్టులు నిత్యం ఎంతో మానసిక వత్తిడిని ఎదుర్కొంటూ ఉంటారని, అటువంటి వారికి ఈ విధంగా వన సమారాధన కార్యక్రమాలు వంటివి నిర్వహించడం వల్ల తమ



మానసిక ఒత్తిడిని కొంతైనా అధిగమించగలుగుతారని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం నిస్వార్థంగా సేవలు అందించే జర్నలిస్టులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రపదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం ఏలూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కే.గోపినాథ్ ( సిటికేబుల్ రాజు), ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా జాయింట్ సెక్రటరీలు కందుల చైతన్య ( బన్ను), ముద్రగడ భరత్, దుగ్గిపోగు ప్రదీప్ పాల్గొన్నారు.

# ఉద్యాన వనాల పంటలు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**దెందులూరు నవంబర్ 26.నవభూమి** రైతు లు ఉద్యాన పంటలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని దెందులూరు . ఏలూరు రూరల్ ఉద్యాన శాఖ అధికారి బి. కరణ్ అన్నారు . మంగళవారం హార్టికల్చర్ ఆఫీసర్ వారి ఆధ్వర్యంలో గోపన్న పాలెం గ్రామం లో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా కోకో మొక్కలు వేసుకున్న ప్రతి రైతు కూడా మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని ,శీతాకాలంలో కాయ తొలుచు పురుగు ఉధృతి ఎక్కువ ఉండటం వల్ల వాటికి బెర్జైడ్ రసాయనాన్ని వాడుకోవాలి వీలైనంత సేంద్రియంగా సాగు చేసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చు అని పేర్కొన్నారు.కార్యక్రమంలో దెందులూరు వ్యవసాయ శాఖ అధికారి ఎవో .దామ వేంకటేశ్వరావు గారు,కద్బరీ మేనేజర్ అయ్యన బాబు . తదితరులు హాజరైనారు.



# ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

- ◆ రాజ్యాంగం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం
- ◆ అణగారిన వర్గాలకు భారత రాజ్యాంగమే రక్షణ కవచం
- ◆ రావుస్ డిగ్రీ కళాశాల సీఈవో తిరుమలరెడ్డి





**ఎమ్మిగనూరు, నవంబరు 26 (నవభూమి):** రావుస్ కళాశాలలో ఘనంగా భారత రాజ్యంగా ఆమోద దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా ఈ కార్యక్రమం ఎమ్మిగనూరు పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో సీఈఓ తిరుమలరెడ్డి అధ్యక్షతన బి.ఏ ఆర్ట్స్ విభాగపు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మిగనూరు పట్టణ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.కె గురు రాజారావు హాజరయ్యారు. తొలుత భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిమకు కళాశాల ప్రిన్సిపల్ ఇర్ఫాన్, ముఖ్యఅతిథి గురు రాజారావు, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు గోరంట్లతో పాటు కళాశాలతదితర అధ్యాపక బృందం నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టణ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గురురాజారావు మరియు కళాశాల సిఈఓ తిరుమలరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగాలన్నిటిలో అతిపెద్దది, భారత రాజ్యాంగాన్ని తయారు చేయడానికి ఒకరాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేసారు. 1946 డిసెంబర్ 9న ఢిల్లీలో జరిగిన రాజ్యాంగ పరిషత్ యొక్క నిర్ణయం మేరకు 1947 ఆగస్టు 29న రాజ్యాంగాన్ని తయారు చేయడానికి ముసాయిద కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీకి అధ్యక్షుడిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నియమించారు. ఈ ముసాయిదా కమిటీ సభ్యులు సుమారు ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాలను పరిశీలించి 2సంవత్సరాల 11 నెలల 18 రోజులు రాజ్యాంగాన్ని వ్రాసి 1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ పరిషత్ కు సమర్పించారు, ఈ భారత రాజ్యాంగాని సమర్పించిన తేదీని గుర్తించి భారత ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవం గా ఏర్పాటు చేశారని విద్యార్థులకు గుర్తు చేశారు. భారత రాజ్యాంగం ప్రతి భారతీయ పౌరులందరికీ స్ఫూర్తిదాయకమని, భారతదేశంలోని అణగారిన వర్గాల ప్రజలకు రాజ్యాంగం రక్షణ కవచమని, రాజ్యాంగం కల్పించిన హక్కులతోపాటు విధులను కూడా విస్మరించకూడదని ప్రతి విద్యార్థి రాజ్యాంగ పరిరక్షణలో దృష్టి సారించాలని కోరారు. నవ సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలాభివృద్ధి విద్య ద్వారానే సాధ్యమని గుర్తించి రాజ్యాంగ నిర్మాతలు విద్యావ్యవస్థలో రిజర్వేషన్లు ప్రవేశపెట్టారు, కావున ప్రతి విద్యార్థి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను ఉద్యోగ ఉపాధి అవకాశాలలో వినియోగించుకొని తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకొని తద్వారా దేశాభివృద్ధికి తోడ్పడేటట్లు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బి.ఏ పొలిటికల్ సైన్స్ విభాగపు విద్యార్థులు పార్లమెంట్ నమూనాలు, అసెంబ్లీ నమూనాలు, ప్రాథమిక హక్కులు-విధులచార్టులు, అంబేద్కర్ చిత్రపటాల ఫోటోలు తయారు చేసుకుని రాజ్యాంగ పరిషత్ దినోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథి ఎం.కె గురు రాజారావుగారిని కళాశాల యాజమాన్యం చిరుసన్మానంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిఓఓ సుజనారెడ్డి, ప్రిన్సిపల్ ఇర్ఫాన్, ప్రోగ్రామ్ ఇన్చార్జి విజయ్ కుమార్, స్క్రిప్ట్ రైటర్ ఎస్.పాల్ రాజ్, పొలిటికల్ సైన్స్అధ్యాపకులు గోరంట్ల, చరిత్రఅధ్యాపకులు నరసింహులతోపాటు అన్నపూర్ణ, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, నందిని, నూర్ భాషా, మనో వెంకట్, సంపత్, శృతి ప్రియా, సంధ్య, ధనుంజయ, గోవిందు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**దెందులూరు నవంబర్ 26 నవభూమి** ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించి చట్టం పరిధిలో పనిచేయాలని దెందులూరు తాసిల్దార్ బి.సుమతి అన్నారు. మంగళవారం దెందులూరు తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ హేమలత. రెవెన్యూ మరియు తాసిల్దార్ కార్యాలయ సిబ్బందితో రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని తహసిల్దార్, దెందులూరు కార్యాలయము నందు రాజ్యాంగం యొక్క ప్రవేశికను తహసిల్దార్ వారి సమక్షములో సమూహికముగా చదువుట జరిగినది.

## భారత రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి



**అనంతపురం నవంబర్ 26 నవభూమి** జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురం నగరంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి భారత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ గ్రంథాలయ సిబ్బంది , పాఠకులు కలిసి చేశారు . ప్రతి ఒక్క పౌరుడు మన భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని విధిగా చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది సి ఇంతియాజ్ అహ్మద్, రామాంజి నమ్మ, భాష కావేరి మల్లికార్జున ,కిరణ్, నాగమణి, శిరీష, ముత్యాలమ్మ, సరస్వతమ్మ ,బాలచంద్ర, శ్రీ విజయ పాల్గొన్నారు.

## టిడ్కోను సందర్శించిన పురపాలక కమిషనర్

**అమలాపురం. నవంబర్25(.నవభూమి ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లా దేవరలంక టిడ్కో భవనసముదాయాన్ని అమలాపురం పురంపురపాలక కమిషనర్ కేవిఆర్ రాజుమంగళ వారం పరిశీలించారు. సీనియర్ జర్నలిస్ట్ గారపాటి పండుబాబుఫ్లాట్ లో వాటర్ లీకేజి సమస్య వల్ల ఫ్లాట్ లో వాటర్ నిండడంతో ఫ్లాట్ ను కమ్మినర్ వచ్చి పరిశీలించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు త్వరలో. సమస్య లను పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు. డ్రైన్ సదుపాయం, వాహనాలు పార్కింగ్, ఇతరసమస్యలు పై అధికారులతో చర్చించారు. కమిషనర్. కె.వి.ఆర్ రాజు వెంట పురపాలక ఇంజనీర్ , టిడ్ కో స్పెషలిస్ట్ డాక్టర్ డి. లలిత కుమారి, మున్సిపల్ ఏ ఇ వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది, టిడ్ కో లబ్ది దారులుగారపాటి పండుబాబు, ఉప్పాడ నూకరత్నం, మరియు గారపాటి భాగ్యలక్ష్మి, అప్పరెడ్డి కృష్ణమోహన్ పాల్గొన్నారు.



### రాష్ట్రంలో ఐదేళ్ల తర్వాత మళ్లీ

# అంబేద్కర్ రాజ్యంగం అమలవుతోంది

- ◆ భిన్నత్వంలో ఏకత్వం ఉన్న భారతదేశాన్ని ఐక్యంగా నిలిపింది..మన రాజ్యాంగమే
- ◆ టీడీపీ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు
- ◆ రాజ్యంగ దినోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం నవంబర్ 26 నవభూమి** ఐదేళ్ల అరాచక వైసీపీ పాలన తర్వాత రాష్ట్రంలో ఇప్పుడే అంబేద్కర్ రాసిన రాజ్యంగా అమలవుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకి ఒక దిక్సూచి లాంటిదన్నారు. ఎన్నో దేశాల్లో స్వతంత్రం ఉన్నప్పటికీ... మన దేశంలో ఉన్నంత స్వాతంత్రం, స్వేచ్ఛ మరెక్కడా లేవన్నారు. దేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాధిస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమేనన్నారు. భిన్నత్వంలో ఏకత్వం ఉన్న భారతదేశాన్ని ఐక్యంగా నిలిపింది మన రాజ్యాంగమేనన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు సాకే వెంకటేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, పద్మశాలి ఫెడరేషన్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహ, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు గంగారాం, ఈడిగ నాగభూషణం, నారాయణస్వామి యాదవ్, నాని, వన్నూరప్ప, హరి, మణికంఠ బాబు, వెంకటేశ్వర్ రెడ్డి, ఎద్దుల రాజేష్, తాటి మధు, కృష్ణం రఘు, సిరిసాల రాంబాబు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**అనంతపురం నవంబర్ 26 నవభూమి** భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయపు ప్రధాన సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పుష్ప నివాళులు అర్పించారు. అనంతరం చైర్ పర్సన్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ, మనం ఈ రోజు స్వేచాగా మాట్లాడుతూ, స్వేచ్ఛగా జీవించడానికి మన దేశంలోని చట్టాలన్ని%శీ%టికీ మూలాధారం - ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం అయిన మన భారతదేశ రాజ్యాంగం అని, ఈ రాజ్యాంగ రూపకల్పనలో అనేక మంది మహనీయుల కృషి ఉన్నదని కొనియాడారు. సమాజంలో ఆర్ధిక,సామాజిక సమానతల అవసరాన్ని, అందరికి అవకాశాలను కల్పించడానికి ముఖ్య కారకులు మన రాజ్యాంగ పిత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన డా. బి.ఆర్..అంబేద్కర్ , వారి జీవితాన్ని దేశానికి అంకితం చేసి వారు ఎదుర్కొన్న అవమానాలు, అసమానతలు ఈ దేశంలో మరెవ్వరు పడకూడదు అని, దాదాపు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి, మంచి ఎక్కడున్నా స్వీకరించాలి అనే విషయాన్ని అనుసరిస్తూ, అనేక దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, ఆ దేశ రాజ్యాంగంలోని విశిష్టమైన లక్షణాలను మన దేశానికి, మన ప్రజలకు ఉపయోగపడే విశిష్టమైన రాజ్యాంగంగా రూపొంది%శీ%చారు. కాబట్టి ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలను, ఆశయాలను తెలుసుకుని, రాజ్యాంగ స్పూర్తిని అలవరచుకోవాలని, దేశానికి కాకపోయినా మన కుటుంబం, మన ఆఫీస్, మన చుట్టూ ఉన్న సమాజంలో మనం ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఇంచార్జ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అందరి కోసం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు

**దెందులూరు .నవంబర్ 26 నవభూమి** జీవితంలో ఎంత డబ్బు ఉన్నా.అస్తులు ఉన్నా భౌతికమైన వాటికంటే ఆధ్యాత్మిక అభివృద్ధి దేవుని దీవెనల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎన్వ్యాకోరే చర్చి పాస్టర్ ఎం స్వరూప్ రాజ్ అన్నారు. ఏలూరు నవాబుపేట లో రిటైర్డ్ టీచర్ మందపాటి ప్రసాద్ ఎన్వ్యాకోర్ చర్చి ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. పాస్టర్ స్వరూప్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పిల్లలకు చిన్ననాటి నుంచి నీతి నిజాయితీ క్రమశిక్షణ సేవాగుణం. ఆధ్యాత్మిక అభివృద్ధి సత్రప్రవర్తన క్రమశిక్షణ సక్రమంగా నేర్పించాలన్నారు. ఆడంబరాలకు దూరంగా ఉంచుతూ మంచి మరియు చెడు ల మధ్య ఏది నిజమైన లో రక్షణ వస్తుందో మధ్య తేడాలను వివరిస్తూ ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు మన ఆలోచనలు జీవన విధానాన్ని దేవుడు గుర్తిస్తున్నాడు అన్న విషయాన్ని మరువరాదన్నారు. అనంతరం సెమి క్రిస్మస్ క్రిస్మస్ పర్వదినాలను ఘనంగా నిర్వహించేందుకు సంఘస్తులు యువత చిన్నారులు పెద్దలు సమయత్వం కావాలని సూచించారు. అనంతరం అనంతరం ఘనంగా సిస్టర్ సౌభాగ్యం జన్మదిన వేడుకలు చర్చి సంఘ సభ్యురాలు సిస్టర్ సౌభాగ్యం జన్మదిన వేడుకలను ఆ కుటుంబ సభ్యులు సంఘస్తులు బంధువులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దలు డిపి రావు ఏ శ్రీనుబాబు బ్రదర్ రాజు బ్రదర్ జేమ్స్.సంఘస్తులు ఉన్నారు.



### అందాల తార

# అరుదెంచె అంబర వీధిలో...

- క్యాంప్ ఫయిర్...సపోజ్ క్రిస్మస్ ఫెయిర్
- చలి గింతలు..చలి మంటలు
- స్త్రీల గోల.. ఆనంద హేల
- ఆడవాళ్ల ఆనంద తాండవం..
- అందరిదీ కరుణావతారం







**ఆదోని,డిసెంబరు26(నవభూమి ప్రతినిధి):** అది ఆదోని సీఎస్ఐ హెూలీ ట్రినిటీ చర్చి... సాయంత్రం సరిగ్గా ఆరున్నర గంటలకు చర్చి గంటలు మ్రోగుతున్నాయి.. మరోవైపు అందాల తార అరుదెంచె నాకయి ..అంబర వీధిలో అనే పాటలు వినిపించ సాగాయి. అందరి చేతుల్లో కొవ్వొత్తుల వెలుగు జిలుగులు.. చూసేవారికి .. వినేవారికి అంతు చిక్కడం లేదు ఏమిటీ విశేషమని చర్చించుకోసాగారు. ఔను! విశేషమే!! డిసెంబరు 25కు ఒక నెల రోజులు ముందుగా నవంబరు 25ను సపోస్ క్రిస్మస్‌గా క్రిస్టియన్లందరూ సంతోషగానంతో జరుపుకుంటారు. క్రిస్మస్ నెల రోజులకు ముందుగా వచ్చే ఆదదివారాన్ని అడ్వంట్ సండేగా ఆచరిస్తారు. అడ్వంట్ అంటే ఆగమనం అని అర్థం. ప్రభువు ఆగమనం కొరకు ప్రార్థనాపూర్వకంగా ఎదురు చూడాలని సీఎస్‌హెూలీ ట్రినిటీ చర్చి గురువు రెవరెండ్ పిడుగు ఇశ్రాయేల్ భరత్ హెరాల్డ్ భక్తులకు బోధించారు. బైబిల్ లోని లేఖనముల ద్వారా ఎవరికి వారు సరిదిద్దుకుంటూ, ప్రభువు పిలుపుకు యోగ్యమైన రీతిగా ఆయనను స్వాగతించేందుకు తగు సిద్దపాటు కలిగియుండాలని రెవరెండ్ పిడుగు ఇశ్రేయేల్ భరత్ హెరాల్డ్ భక్తులకు పిలుపునిచ్చారు. సపోజ్ క్రిస్మస్‌ను పురస్కరించుకుని క్వయర్ బృందం జాన్‌బాబు, పురుషోత్తం, సునీత శుభాకర్, షైనీ, మేసా క్లాడియా, సంగీత వాయిద్య కళాకారులు జోసఫ్, దివాస్, కిరణ్‌పాల్, తదితరులు సపోజ్ క్రిస్మస్ పాటలను ఆలపించారు. చర్చి కోశాధికారి ఎస్.టీ. విల్సన్ బాబు వచ్చిన భక్తులందరికీ సపోజ్ క్రిస్మస్ శుభాకాంక్షలను తెలిపారు. డీకన్లు మిలటరీ ఆసాపు, బి.హెచ్. అమృతరాజ్, విజయడేవిడ్ రాజ్, శోభావెస్లీ, మేరి సునీల, లిల్లీ మార్గరేట్, అఖిల్, నిఖిల్, నతానియేల్, తదితరులు సపోజ్ క్రిస్మస్ వేడుకలను పర్యవేక్షించారు. విమెన్ ఫెలోషిప్ ప్రెసిడెంటు టి.నిర్మలతో పాటు ఉపాధ్యక్షురాలు జి.ఇందిరరాజ్, సెక్రటరీ జ్యోతివిల్సన్, కోశాధికారి అరుణజ్యోతి సామ్యేల్, సండే స్కూలు సూపర్నెంటు శోభపద్మరాజ్, నళినినాగరాజ్, సునీతశుభాకర్, మాధురి,కుమారి బేబి, తదితరులు సపోజ్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గని దేవుడిని స్తుతించారు. కాగా పరిశుద్ధ గ్రంథంలోని లేఖనాలను అరుణజ్యోతిసామ్యేల్, శోభపద్మరాజ్, రెవరెండ్ ఆర్.ఎస్.విజయకుమార్, డీకనెస్ విజయ డేవిడ్ రాజ్ చదివి వినిపించారు. "హృదయాలలో చోటు లేక..పశుశాలలో పవళించెను యేసు..." అంటూ క్వయర్ ఆలాపన అందరిని ఆకట్టుకుంది. "లోకమంత వెలుగు ప్రకాశించెను..యేసు జన్మించినప్పుడు.." అంటూ కొవ్వొత్తులను వెలిగించుకుని క్రీస్తును స్తుతించారు. అనంతరం చర్చి ఎదుట క్యాంప్ ఫయిర్ (చలిమంట)ను రెవ. పిడుగు ఇశ్రాయేల్ భరత్ హెరాల్డ్ వెలిగించారు. అంతే ఒక్కసారిగా అందరిలో ఆనందపు వెలుగులు ఎగిసిపడ్డాయి. అందరూ హ్యాపీ..హ్యాపీ క్రిస్మస్ అంటూ ఆనందంతో కేకలు వేసారు. మహిళలు అయితే ఆ చలిమంట చుట్టూ చప్పట్లతో నృత్యాలుచేస్తూ క్రిస్మస్ పాటలు పాడసాగారు. స్త్రీల ఆనందానికి అవధులు లేకపోయాయి. చలిమంటల చుట్టూ తిరుగుతూ నృత్యం చేసేందుకు ఎవ్వరికీ వయస్సు అడ్డు రాలేదు. ఆ చలిమంటల్లో స్త్రీల ముఖాలు మతాబు ల్లా వెలిగిపోయాయి. అందరూ సపోజ్ క్రిస్మస్ కేక్‌ను ఒకరికొకరు తినిపించుకుంటూ సంతోషాన్ని తియ్యగా పంచుకున్నారు. శుభాకాంక్షలను తెలుపుకున్నారు. క్యాంప్ ఫయిర్‌ను వినూత్నంగా ప్రవేశపెట్టిన రెవ.పిడుగు ఇశ్రాయేల్ భరత్ హెరాల్డ్‌ను అభినందనలతో ముంచెత్తారు.













## త్వరగా కోలుకొని ఆరోగ్యవంతులు కండి

### టీడీపీ కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**అనంత పురం నవంబర్ 26 నవభూమి** త్వరగా కోలుకొని ఆరోగ్యవంతులుగా తయారుకావాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పలువురు టీడీపీ కార్యకర్తలకు సూచించారు. అనారోగ్యానికి గురై అనంత పురం జిల్లా కేంద్రంలోని సవేరా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు టిడిపి కార్యకర్తలను మంగళవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. ముఖపట్నం మండలం సిద్దరాంపురం గ్రామానికి చెందిన వెంకట రాముడు ఇటీవలే విద్యుత్ ఘాతానికి గురై తీవ్ర ప్రమాదం చోటుచేసుకోవడం మెరుగైన వైద్య చికిత్సల కోసం అనంతపురం జిల్లా కేంద్రంలోని సవేరా ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న వెంకట్రాముడును మాజీమంత్రి పరామర్శించి ధైర్యం చెప్పారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని అదే పడవద్దని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. త్వరగా కోలుకొని ఆరోగ్యవంతునిగా క్షేమంగా ఇంటికి రావాలని మాజీ మంత్రి కోరారు. తీవ్ర గాయాలతో బాధపడుతున్న వెంకట రాముడు కు మాజీ మంత్రి పల్లె కొంత ఆర్థిక సాయం అందజేశారు. అలాగే నల్లమాడ మండలం దున్నికోటకు చెందిన పెద్దప్ప నాయుడు అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమాచారాన్ని తెలుసుకొని అతన్ని పరామర్శించారు. వీరి ఆరోగ్య పరిస్థితిపై అక్కడున్న డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు .వారికి అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి యాజమాన్యానికి మాజీ మంత్రి సూచించారు.

## బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

**కౌతాళం, నవంబర్26(నవభూమి న్యూస్):** కేంద్రంలో బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి అయిదు నెలలైనా అభివృద్ధి శూన్యమని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు అన్నారు. ఈ మేరకు మంగళవారం వారు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుక్కతోక వంకరని మరో సారి మోడీ ప్రభుత్వం రుజువుచేసుకుందన్నారు. ఎన్ డి ఏ లో భాగస్వామ్యం ఉన్న తెలుగుదేశం, జనసేన ప్రభుత్వలు రాష్ట్ర%శీ%లో అదే విధానాలను అమలు చేస్తున్నాయని, కేంద్రం ప్రభుత్వం విధానాలకు వ్యతిరేక%శీ% గా దేశ వ్యాప్తంగా 500 జిల్లాలోనూ నిరాశన వెల్లువ సాగుతుంది.గత పది సంవత్సరాల నుండికేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకూరు. 19.28 లక్షల కోట్లు రుణమాఫీ పన్ను రాయితీ, ప్రోత్సాహాల పేరుతో ప్రజలదనాన్ని దాచి పెట్టింది. విశాఖ స్టీల్ ప్లాంట్ తో సహ భారీ పరిశ్రమలు, గనులు, సముద్ర తీరాన్ని కారు చౌకగా కార్గోరేట్లకు బిజెపి ప్రభుత్వం కట్టుబడుతున్నది.ప్రభుత్వ రంగా పరిశ్రమలన్నీ ప్రైవేటుకు అమ్ముతాం లేదా మూసి వేస్తాం అనే విధానాన్ని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్నది.నెలకు ఇవ్వాల్సిన 26 వేల వేతనాన్ని ఇవ్వడం లేదు. కదా పది సంవత్సరాల నుంచి కనీస వేతనం ఏమాత్రం పెంచలేదన్నారు. చెప్పిన స్కీం కార్మికులు అంగన్వాడి,ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులను కార్మికులుగా గుర్తించడం లేదు. కార్మికులు ఎంతకాలం పనిచేసిన పర్మినెంట్ చేయలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాలి.2021 లో రైతాంగ చారిత్రాత్మక పోరాట ఫలితంగా మూడు రైతు నల్ల చట్టాలు రద్దు అయ్యాయి. మతోన్మాతాన్ని చేర్చాలని బిజెపి ఆర్ఎస్ఎస్ నిరంతరం ప్రయత్నిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నాగేంద్రప్ప,జగదీష్,రమేష్,ఖాదర్, అక్రమ్,ఎల్లప్ప,ఈరన్న, బసవ తదితరలు పాల్గొన్నారు.




### యువత స్వయంశక్తితో అన్ని రంగాల్లో

# ఎదిగి అభివృద్ధి చెందాలి

- ఏలూరులో ఆర్కిటిక్ కార్యాలయం ప్రారంభం
- గుప్తా ఫౌండేషన్ చైర్మన్ కే.కే.గుప్తా

**దెందులూరు నవంబర్ 26 నవభూమి** యువత ప్రభుత్వ ఉద్యోగాలు కోసం ఎదురు చూడకుండా స్వయం శక్తితో ఎదిగే విధంగా ముందుకు దూసుకు పోవాలని పెరుగుతున్న టెక్నాలజీకి ప్రజల ఆలోచనలు. కోర్కెలు. ఆకట్టుకునే విధంగా ప్రజల ఆకాంక్ష కు అనుగుణంగా మంచి డెకరేషన్ ప్లానింగ్‌లతో అందరినీ ఆకట్టుకునే విధంగా నెంబర్ వన్ స్థానంలోకి దూసుకు పోవాలని ఏలూరు ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు. గుత్తా ఫౌండేషన్ సంస్థల చైర్మన్ కె కె గుప్తా అన్నారు.మంగళవారం ఏలూరు. పవర్ పేట రైల్వేస్టేషన్ సమీపంలో ని రైలు పట్టాలు పక్క రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసి న అస్థి ఆర్కిటిక్ కార్యాలయంలో ఏలూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు కె కె కె గుప్తా . ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు గాదం శెట్టి కొండ ఆధ్వర్యంలో దెందులూరు గ్రామానికి చెందిన గ్రామ ప్రముఖులు.బిఆర్ నర్సింగ్ మరియు డి ఈ డి కళాశాల కరస్పాండెంట్ సుగ్గి శెట్టి నూకరాజు. పద్మశ్రీ దంపతుల కుమారుడు సుగ్గి శెట్టి మణి గుప్తా ఏర్పాటు చేసినటువంటి ఆర్కిటిక్ కార్యాలయాన్ని గుప్తా ఫౌండేషన్ చైర్మన్ కేకే గుప్తా . ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ మోటపర్తి రాజా. గారపాటి రామకృష్ణ మరియు పెద్దలు రిబ్బన్ కట్ చేసి సుముహూర్తాన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ దెందులూరు మండలం అధ్యక్షులు సంపంగి వేణుగోపాల తిలక్. దెందులూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి. దెందులూరు గ్రామ టిడిపి అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వరరావు. మాజీ సహకార సంఘం బ్యాంకు అధ్యక్షులు పోకల రాంబాబు. కొలుసు గణపతి. గ్రామ ప్రముఖులు వీరమాచినేని శివాజీ. సుగిశెట్టి హనుమంతు. దెందులూరు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రాజు. బీసీ సంఘం నాయకులు కొలుసు నాని. ప్రముఖ వాస్తు సిద్ధాంతి గారపాటి రామకృష్ణతో పాటు పలువురు నూతనంగా కార్యాలయం ఏర్పాటు చేసుకుని వ్యాపారాన్ని ప్రారంభించిన సుగి శెట్టి మణి గుప్తాను ఆశీర్వదించి మంచి అభివృద్ధి లోకి రావాలని మరింత యువతకు





అవకాశాలు కల్పించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మండలానికి చెందిన పలువురు ప్రముఖులు వ్యాపారవేత్తలు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు

### త్వరలో 10వేల ఇళ్ల నిర్మాణల్ని

# పూర్తి చేస్తున్నాం:ఎమ్మెల్యే దగ్గుపాటి

- 2వ డివిజన్ వినాయక నగర్, భాగ్యనగర్‌లలో మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం
- గత ఐదేళ్లలో ఒక్క కాలువ తవ్వలేదు.. ఉన్న కాలువల్లో పూడిక తీయలేదు
- ఇళ్లు, డ్రైనేజీ, రేషన్ బియ్యం సమస్యలను చెప్పిన స్థానికులు
- రేషన్ బియ్యం అక్రమ రవాణా కాకుండా అడ్డుకుంటాం

**అనంతపురం నవంబర్ 26 నవభూమి** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో త్వరలో 10వేల ఇళ్ల నిర్మాణల్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆయన రెండవ డివిజన్ వినాయక నగర్, భాగ్యనగర్ లలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సచివాల సిబ్బంది లతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పర్యటించారు. ఉదయం 7 గంటల నుంచి కాలనీల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఇళ్లు, డ్రైనేజీ, రేషన్ బియ్యం సమస్యలను డివిజన్ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గతంలో టిడ్కో ఇళ్ల కోసం డబ్బులు చెల్లించినా.. ఆరేళ్లుగా అతిగతి లేదని వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఒక్క ఇళ్లు కూడా నిర్మించకుండా లబ్ధిదారులకు మాయమాటలు చెబుతూ కాలం గడిపారని విమర్శలు చేశారు. ఐదేళ్ల క్రితం తెలుగుదేశం పార్టీ హయాంలో నిర్మాణాలు ఎక్కడ ఉన్నాయో ఇప్పుడు కూడా అక్కడే ఉన్నాయని... కేవలం రంగులు మాత్రమే మార్చారన్నారు. త్వరలోనే పదివేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు వివరించారు. మరోవైపు రేషన్ బియ్యం సక్రమంగా అందించకుండా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని.. ఈ అక్రమ రవాణాను కచ్చితంగా అడ్డుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. నగరంలో ఐదేళ్ల కాలంలో ఒక్క కాల్వ కూడా తవ్వ లేదని... ఉన్న డ్రైనేజీల్లో పూడిక కూడా తీయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



సహకారంతో త్వరలోనే అనంత నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొచ్చి, డంపింగ్ యార్డ్ సమస్యకు కూడా పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుర్రం నాగభూషణ, పావురాల శేఖర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణ కుమార్, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, మాజీ కో ఆప్షన్ మెంబర్ మున్వర్, తెలుగుదేశం పార్టీ నాయకులు టైలర్ సీనా, సిరిశాల రాంబాబు, ఈడిగా నాగభూషణం, సుంకన్న, పవన్ కుమార్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా భారత రాజ్యాంగం 75 దినోత్సవ వేడుకలు



**కౌతాళం, నవంబర్ 26(నవభూమి న్యూస్):** భారత రాజ్యాంగం 75 దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి దళిత సమైక్య వ్యవస్థాపకులు ఏపీడిఎస్ కట్ట స్వామి దాస్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి కట్ట స్వామి దాస్ మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క విలువలు , సెక్షన్లు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని మండల ప్రజలకు సూచించారు. అంబేద్కర్ చూపిన సన్మార్గంలో నడవాలన్నారు. కర్నూలు జిల్లాలోని మంత్రాలయం నియోజకవర్గం నాలుగు మండలాలు అభివృద్ధిలో వెనుకబడ్డాయని పేర్కొన్నారు. కౌతాళ%శీ% మండలం మారుమూల మండలం అక్షరాస్యత తక్కువ, ప్రభుత్వాలు మారుతున్న అభివృద్ధి మాత్రం జరగడంలేదని పేర్కొన్నారు. కౌతలం మండల ప్రజలకు ఇళ్ల పట్టా లేని వాళ్ళ కి 3 సెంట్లు స్థలాలు ఇవ్వాలని కోరారు. మండలంలోని గ్రామాల్లో త్రాగునీరు ,సాగునీరు, సిసి రోడ్లు, నిర్మించి మండల అభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కమిటీ సభ్యులకు గ్రామాల్లో గ్రామ కమిటీలు నిర్వహించి సమస్యలను తమ దృష్టికి తేవాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత సమైక్య కమిటీ జిల్లా అధ్యక్షులు (అడ్వకేట్) ఎస్.ప్రభాకర్ చౌదరి , మండల అధ్యక్షులు కట్టా విజయ్ మోహన్ కుమార్, సెక్రటరీ ప్రకాష్ , మండల కమిటీ సలహాదారులు ముఖేష్, సహాయ కార్యదర్శి ఉల్లిగప్ప, కార్యదర్శి అబ్రహం, కమిటీ సభ్యులు హుసేని, చిన్న, భాస్కర్ పాల్గొన్నారు.

## మాడుగుల పంచాయితీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నాం: సర్పంచ్ కళావతి

**మాడుగుల నవంబర్ 26 నవభూమి** మాడుగుల : గ్రామ పంచాయితీకి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి అన్నారు. మంగళవారం పంచాయితీ కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేశారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కళావతి మాట్లాడుతూ పంచాయితీ అభివృద్ది కి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పంచాయితీ మౌలిక సదుపాయాలు కల్పనే ద్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ శ్రీనాధు శ్రీనివాస రావు, పంచాయితీ కార్యదర్శి కె.మూర్తి బాబు తదితరులు పాల్గొన్నారు.



### గల్లా అశోక్ నటించిన దేవకి నందన వాసుదేవా

# చిత్రం చాలా బాగుంది

- సనాతన ధర్మం,మాతృ ప్రేమను పెంపొందించే విధంగా చిత్రంను చక్కగా చిత్రీకరించారు
- చిత్తూరు రాఘవ థియేటర్ నందు టిడిపి నాయకులు కార్యకర్తలు
- గల్లా అభిమానులతో కలిసి వీక్షించిన మాజీ మంత్రి గల్లా అరుణకుమారి
- చిన్నపిల్లల నుంచి పెద్దలు వరకు చూడదగిన కుటుంబ కథ చిత్రం
- మాజీ మంత్రి గల్లా అరుణకుమారి












**చిత్తూరు,నవంబర్26(నవభూమి):** సనాతన ధర్మం, మాతృ ప్రేమను తెలియజేసే విధంగా దేవకీ నందన వాసుదేవ చిత్రం ను నిర్మించడం జరిగిందని మాజీ మంత్రి గల్లా అరుణకుమారి అన్నారు .. చిత్తూరు రాఘవ థియేటర్లో ప్రదర్శింపబడుతున్న తన మనవడు గల్లా అశోక్ నటించిన దేవకి నందన వాసుదేవ చిత్రాన్ని మాజీ మంత్రి గల్లా అరుణకుమారి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సనాతన ధర్మాన్ని.. మాతృ ప్రేమను మరింతగా పెంపొందించే విధంగా చిత్రాన్ని తీయడం జరిగిందని తెలిపారు ఈ చిత్రంలో తల్లి ప్రేమతో పాటు హాస్యం , వినోదం ,సంగీతం ఫైట్స్ . ఇతర సన్నివేశలను బాగా తీయడం జరిగిందని తెలిపారు... నేను ఇప్పటికే రెండుసార్లు చూడడం జరిగిందని ఈ చిత్రం అందర్నీ ఆకట్టుకుంటున్నదని పేర్కొన్నారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు సైతం చూడదగిన కుటుంబ కథ చిత్రం తెలిపారు.. తన మనవడు యువ హీరో అశోక్ ఎంతో కష్టపడి నటిచ్చిన సినిమాని అందరు ఆదరించాలని కోరారు.. సినిమా విజయవంతంగా ప్రదర్శిస్తుండడంతో సినిమా థియేటర్ వద్ద భారీ కేక్ ను కట్ చేసి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు గల్లా అభిమానులకు ఆమె పంచిపెట్టి ఆనందాన్ని పంచుకున్నారు.. ఈ కార్యక్రమంలో చుడ చైర్ పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎంపీదుర్గా రామకృష్ణ , చిట్టిబాబు, మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ స్టేజి నిర్మాణానికి

# ఎస్ఎంఆర్ పెదబాబు రూ.5 లక్షల విరాళం

**దెందులూరు నవంబర్ 26 నవభూమి** రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా చల్లని తల్లిగా పేరుపొందిన ఏలూరు జిల్లా దెందులూరు మండలం గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి స్టేజి నిర్మాణ అభివృద్ధికి ఏలూరు ఎస్ఎన్ఆర్ సంస్థల అధినేత ఎస్ఎంఆర్ నూర్జహాన్ పెదబాబు రూ 5 లక్షల రూపాయల విరాళాన్ని గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారని కమిటీ తెలిపింది. గాలాయగూడెం అచ్చమ్మపేరంటాలు తల్లి ఆలయంనకు నూతన%శీ% గా స్టేజీ నిర్మాణ కార్యక్రమం చేపట్టిన ఎస్ఎంఆర్ పెదబాబు 1974లో అచ్చమ్మ పేరంటాలు తల్లి గుడికి మొట్ట మొదటి సారిగా స్టేజీ ని నిర్మి%శీ%చి ఇచ్చిన తన తండ్రి గారైన షేక్ మస్తాన్ వలి గారి పేరు మీద గతం లో 2007లో అప్పటి పరిస్థితి కి అనుకూలంగా నూతన స్టేజీ ని పక్కా స్లాబ్ మరియు స్టేజీ తయారు చేసి అమ్మ వారి ఆలయ అభివృద్ధి కి సాయం చేస్తూ వచ్చారు. తరువాత ఇప్పుడు మరలా కమిటీ సభ్యులు అందరూ వెళ్లి స్టేజి వెడల్పు సరి పోవటం లేదు ఆధునిక ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయటానికి సహకారం అందించాలి అని అడిగిన వెంటనే మళ్ళీ 5లక్షల రూపాయలను ఇచ్చి మీకు నచ్చిన విధంగా స్టేజీ ని నిర్మిచు కోవాలని కమిటీ వారికి తెలియచేసి 5లక్షలు విరాళం ఇచ్చారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అందరూ ఎస్ఎంఆర్ రియల్ ఎస్టేట్ అధినేత ఎస్ఎంఆర్ పెదబాబును పెదబాబుకు వారి కుటుంబానికి మరియు ఈ స్టేజీ మొట్ట మొదటి నిర్మాణ కర్త అయిన పెదబాబు గారి తండ్రి షేక్ మస్తాన్ వలి కి గ్రామస్తులు శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు అందరూ హృదయ పూర్వక ధన్యవాదములు తెలియచేశారు



# ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు వేయించేలా చర్యలు

## సిసి రోడ్ పనులను పరిశీలించిన తెలుగుదేశం క్లస్టర్-3 ఇంచార్జి వెంకటపతి రాజు



**కౌతాళం, నవంబర్ 26(నవభూమి న్యూస్):** ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు వేయించేలా చర్యలు తీసుకుంటామని తెలుగుదేశం క్లస్టర్-3 ఇంచార్జి వెంకటపతి రాజు అన్నారు. ఈ మేరకు మంగళవారం కౌతాళంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీ, హనుమాన్ నగర్ కాలనీలో డ్రైనేజీ మరియు సిసి రోడ్డు పనులను వేగవంతం చేయాలని అధికారులు సూచించారు. 30 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ పనులను చేస్తున్నట్లు వెంకటపతి రాజు తెలిపారు. టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

# రైతుసేవా కేంద్రాల్లో కరువు నివేదికలు

**కౌతాళం, నవంబర్26(నవభూమి న్యూస్):** ప్రస్తుత సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ 2024 కరువు నివేదికలు తయారు చేయడం జరిగిందని ఏవో శేషాద్రి మంగళవారం తెలిపారు. ఆ నివేదికలను ప్రతి ఆర్బీకే ప్రచురించబడినదని, కావున రైతులందరూ వాటిని సరిచూసుకోవాలన్నారు. ఎటువంటి తప్పిదాలు ఉన్నా సంబంధిత ఆర్ఎస్కే విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ను కలసి సరి చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. ఇందు గాను 28వ తేదీ సాయంత్రము వరకు సమయం ఉన్నదని, కావున అందరు రైతులు ఏదైనా తప్పిదాలు ఉన్నా కూడా సరి చేసుకోవాలని కోరారు. ఇందులో ప్రతి రైతుకి క్రాబ్ బుకింగ్ జరిగి ఉండాలి తప్పని సరిగా ఈ కేవైసీ చేసి ఉండాలి ఎంపిక చేసిన నాలుగు పంటలకు మాత్రమే ఇప్పుడు సబ్సిడీ వర్తిస్తుందని, పంటలు పత్తి వేరుశనగ కందులు ఆముదం పంటలకు మాత్రమే వర్తిస్తుందన్నారు.

# కె.జే పురం పశువైద్యశాల ఆకస్మిక తనిఖీ

**మాడుగుల నవంబర్ 26 నవభూమి** మండలం లోని కె.జే పురం గ్రామం లో స్థానిక పశు వైద్యశాల ను మండల ఏరియా పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్.వి చిట్టి నాయుడు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డు లను తనిఖీ చేశారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను పశు గ్రాసం , పీకే సి సి లోన్లు గురించి పాడి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కె.జే పురం పశు వైద్య అధికారి డా. మణి లక్ష్మణ్ , పశు వైద్య సహాయకులు చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



# అద్దంకిలో భారీ దొంగతనం: 15 లక్షలు అపహరణ



**అద్దంకి, నవంబర్ 26 (నవభూమి)** అద్దంకి పట్టణంలో పోతురాజు గండి వద్దనున్న శ్రీరామ్ ఏజెన్సీస్ నందు సోమవారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. షాపు యజమాని మేడం రామ్ గోపాల్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు పోతురాజు గండి వద్ద ఉన్న శ్రీరామ్ ఏజెన్సీ షాపు షట్టర్ల తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించి షాపులో టేబుల్ సొరుగులో ఉన్న 15 లక్షల రూపాయల నగదును అపహరించుకుపోయారు. చోరీ ఆనవాళ్లు తెలియకుండా ఉండేందుకు షాపులో ఉన్న సీసీ కెమెరాల డిస్క్ ను అపహరించుకుపోయారు. మంగళవారం చోరీ సమాచారం అందుకున్న చీరాల డిఎస్పి మోయిన్. అద్దంకి సీఐ కృష్ణయ్య , ఎస్సై ఖాదర్ బాషా చోరీ జరిగిన దుకాణాన్ని పరిశీలించి షాపు యజమాని గోపాల్ రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్లూస్ టీం నిపుణులు వేలి ముద్రలను సేకరించారు. షాపు యజమాని రామ్ గోపాల్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. అద్దంకిలో ఇటీవల జరుగుతున్న వరుస చోరీలతో పట్టణ ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

# అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు: ఎస్సై వెంకటేశ్వర్లు



**వేటపాలెం, నవంబర్ 26 (నవభూమి)** వేటపాలెం మండలంలోని రామన్నపేట నందు గోవిందుల శ్రీకాంత్ అనే వ్యక్తి అక్రమంగా మద్యం అమ్ముతున్నాడని సమాచారంతో ఎస్సై వెంకటేశ్వర్లు మంగళవారం దాడి చేశారు. అతని వద్ద నుంచి ఎనిమిది మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. మండలంలో అక్రమ మద్యం అమ్మకాలు, బెల్ట్ షాపుల పై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు చెప్పారు. ముఖ్యంగా బెల్టు షాపులపై నిఘా ఉంచినట్లు ఆయన తెలియజేశారు.

# ఎంపిడిఓ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**మాడుగుల నవంబర్ 26 నవభూమి** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక మండల కార్యాలయం లో ఎంపిడిఓ కె.అప్పారావు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని ప్రతి గ్రామం లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి . రాజ్యాంగ సభలో 1949 నవంబర్ 26 న ఆమోదించబడిందని అన్నారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉండకూడదని అన్నారు. అనంతరం రాజ్యాంగాన్ని కాపాడ తానని ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ వెంకట రాజారాం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలి:మాజీ ఎమ్మెల్యే బూడి



**మాడుగుల నవంబర్ 26 నవభూమి** మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక బస్టాండ్ ఆవరణ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించడమే రాజ్యాంగ నిర్మాతలకు ఇచ్చే నిజమైన నివాళు లు అని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ వెంకట రాజారాం వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేత అక్రమ కట్టడం కూల్చివేత

**నర్సీపట్నం, నవభూమి** మునిసిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగం అనుమతులు లేకుండా నిర్మించిన రెండు అంతస్థుల వాణిజ్య భవనాన్ని మునిసిపల్ అధికారులు కూల్చి వేశారు. అక్రమ నిర్మాణంపై మూడుసార్లు నోటీసులు ఇచ్చినా.. సంబంధిత భవన యజమాని స్పందించకపోవడంతో ఈ చర్యకు దిగినట్టు అధికారులు వెల్లడించారు. పట్టణంలో 26వ వార్డుకు చెందిన వైసీపీ నాయకుడు చిటికెల కరుణాకరరావుకు పట్టణ పోలీస్ స్టేషన్ పక్క రోడ్డులోని గచ్చపువీధిలో 33 గజాల స్థలం వుంది. ఇందులో షాపు నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని గత ఏడాది మునిసిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగాన్ని కోరారు. వంద గజాల లోపు స్థలంలో నిర్మాణానికి అనుమతి ఇవ్వడానికి నిబంధనలు అంగీకరించవని అధికారులు స్పష్టం చేశారు. అయినప్పటికీ వైసీపీ నేత కావడం, అప్పుడు పార్టీ అధికారంలో వుండడంతో ప్లాన్ ఆమోదం లేకుండానే భవన నిర్మాణం చేపట్టారు. చుట్టూ ఎటువంటి ఖాళీ స్థలం వదల్లేదు. మొదటి అంతస్థులోకి వెళ్లడానికి డ్రైనేజీ కాలువ మీదుగా రౌండ్ మెట్లు నిర్మించారు. రెండో అంతస్థు కూడా నిర్మించడానికి మొదటి అంతస్థులో నుంచి మెట్ల దారి కోసం శ్లాబ్‌లో ఖాళీ విడిచిపెట్టారు. అడ్డగోలుగా భవనం నిర్మిస్తున్నప్పటికీ వైసీపీ నేత కావడంతో చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనకడుగు వేశారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో గ్రౌండ్ ఫ్లోర్ పనులు పూర్తికావడంతో ఒక ప్రైవేటు డెయిరీకి అద్దెకు ఇచ్చారు. తరువాత ఎన్నికలు రావడంతో పనులను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో భవన నిర్మాణ పనులు ఆపేశారు. అయినప్పటికీ ప్లాన్ ఆమోదం లేకుండా భవనం నిర్మించడంతో మునిసిపల్ అధికారులు జూలై 25న మొదటి నోటీసు జారీ చేశారు. కరుణాకరరావు నుంచి సమాధానం రాకపోవడంతో రెండో నోటీసు, వారం రోజుల క్రితం మూడో నోటీసు ఇచ్చారు. అయినా స్పందన లేకపోవడంతో సోమవారం తెల్లవారుజామున కూల్చివేత ప్రక్రియ చేపట్టారు. ముందు జాగ్రత్త చర్యగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ స్టేషన్ పక్క రోడ్డు, పాత మునిసిపల్ కార్యాలయం నుంచి గచ్చపువీధికి వెళ్లే రోడ్డులో వాహనాల రాకపోకలు నిలిపి వేశారు. షాపులోని సామగ్రిని బయటకు తీయించి పై అంతస్థు శ్లాబ్‌కి పెద్ద పెద్ద రంధ్రాలు పెట్టారు. అనంతరం కింది అంతస్థు పిల్లర్లు, గోడలు కూల్చివేశారు. దీనిపై కమిషనర్ సురేంద్రను వివరణ కోరగా అనుమతులు లేకుండా నిర్మించడంతో కూల్చివేయించామని తెలిపారు.



# క్రీడలతో యువతలో నైపుణ్యాలు మెరుగు

**బాపట్ల నవభూమి:** క్రీడా పోటీలు యువతలోని నైపుణ్యాలకు మెరుగులు దిద్దుతాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో 68వ అంతర్ జిల్లాల బీచ్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను జిల్లా కలెక్టర్ మురళి మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా ఎస్ జి ఎఫ్ జెండాను కలెక్టర్ ఆవిష్కరించగా, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం క్రీడాకారులు జిల్లాల వారీగా కవాతు నిర్వహించారు. క్రీడాకారుల నుంచి అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. క్రీడాకారులను కలెక్టర్, శాసనసభ్యులు పరిచయం చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ బీచ్ వాలీబాల్ బంతిని కొట్టి క్రీడాకారులలో స్ఫూర్తినించారు. ముప్పాయపాలెం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కలెక్టర్ చెప్పారు. క్రీడలు ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంచుతాయన్నారు. యువత ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. మీ నైపుణ్యాలను మెరుగులు దిద్దుకోవడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. టీం గా పనిచేయడానికి స్ఫూర్తి నింపుతాయన్నారు. ఈ పోటీలలో విజేతలైన వారు


జిల్లా కలెక్టర్ వెంకట మురళి

అంతర్రాష్ట్ర పోటీలలో బహుమతులు సాధించాలన్నారు. ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని మరోసారి విజయం కొరకు ముందుకు పోటీ పడాలన్నారు. ఐకమత్యాన్ని మరింత బలపరుస్తాయన్నారు. సముద్ర తీరం వెంబడి మంచి ఏర్పాట్లతో పోటీలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన 13 జిల్లాల క్రీడాకారులకు మంచి వసతి, భోజనం కల్పించాలని అధికారులకు సూచించారు. కార్తీక మాసంలో ఇలాంటి పోటీలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. పర్యాటక రంగంగా ప్రసిద్ధి చెందిన సూర్యలంక బీచ్ లో అంతర్ జిల్లాల పోటీలు నిర్వహించడం సంతోషదాయకమని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. అన్ని జిల్లాల క్రీడాకారులు బాపట్లకు వచ్చి బీచ్ వాలీబాల్ పోటీలలో పాల్గొనడం మంచి పరిణామం అన్నారు. సూర్యలంక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతోందన్నారు. సూర్యలంక బీచ్ ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు. కార్తీక మాసంలో సూర్యలంక బీచ్ లో లక్షల మంది ప్రజలు స్నానాలు ఆచరించడం, పూజలు చేస్తుంటారని వివరించారు.గెలుపు ఓటమీలు ఒకేలాగా స్వీకరించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం చెప్పారు. ఓటమి పాలైన వారు ఛాలెంజ్ గా తీసుకుని మరో మారు గెలుపునకు కృషి చేయాలన్నారు. విజేతలైన వారు ఒడిస్సాలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొని బహుమతి సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ పి గ్లోరియా, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ కె పాల్ కుమార్, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తి, 13 జిల్లాల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

**బాపట్ల నవభూమి:** వెనుకబడిన సామాజిక వర్గాల ఆర్థిక, సామాజిక, రాజకీయాలలో సమానత్వానికి ప్రజాస్వామ్యం సంరక్షణగా నిలిచిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. పిజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పుష్ప మాలలతో ఘనంగా నివాళులర్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధశాఖల జిల్లా అధికారులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. దేశంలోని భిన్న కులాలు, మతాలు, రాజకీయ అసమానతలను తొలగించి ఐక్యతతో జీవించడానికి రాజ్యాంగం అవకాశం కల్పించిందని కలెక్టర్ చెప్పారు. భారతదేశంలో జీవించే హక్కు ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించిందన్నారు. విదేశీయులకు సైతం స్వేచ్ఛగా మన దేశంలో జీవించటానికి అవకాశాలు ఇచ్చిందన్నారు. హక్కులు ఉల్లంఘన జరిగితే వాటిని సాధించుకునే అవకాశం రాజ్యాంగ కల్పించిందని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. దేశానికి ప్రభుత్వ వ్యవస్థ శరీరం లాంటిది అయితే రాజ్యాంగం ఆత్మ లాంటిదని ఆయన వర్ణించారు. అనగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కొరకు ఎస్టి ఎస్సి, బిసి, మహిళా, హిజ్రాలకు కమిషన్ లు సమర్ధంగా పనిచేస్తున్నాయన్నారు. అంటరానితనం నిర్మూలనకు రాజ్యాంగం ఓ గొప్ప ఆయుధంలా నిలిచిందన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడిన వారిగా గుర్తించిన ఎస్సీ, ఎస్టీ, బిసిలకు అన్నింటిలోనూ రిజర్వేషన్లు కల్పించిందన్నారు. ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత భారత రాజ్యాంగానికే దక్కిందన్నారు. ప్రజలంతా ఐకమత్యంతో జీవించడానికి రాజ్యాంగం ప్రతి ఒక్కరికి హక్కు కల్పించిందని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. పేదరికం నుంచి ప్రజలను బయటకు తీసుకురావడానికి రాజ్యాంగం అనేక చట్టాలను కల్పించిందన్నారు. ప్రజలు సుభిక్షంగా ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనేక చట్టాలను సమ్మిళితం చేస్తూ రాజ్యాంగాన్ని రచించారన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఎన్నో మైలురాళ్లను అధిగమించామని, ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం నిలిచిందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని భారత దేశం అభివృద్ధి నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. విద్యాతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన వివరించారు. రాజ్యాంగం స్ఫూర్తికి వ్యతిరేకంగా ఎవరైనా ఏ చట్టాలు తెచ్చినా వాటిని కొట్టివేసేలా సుప్రీంకోర్టు వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుందన్నారు. ప్రజలు సుభిక్షంగా జీవించడానికి రాజ్యాంగం అనేక హక్కులు కల్పించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు. ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పిస్తూ రాజ్యాంగం అనేక చట్టాలను రూపొందించిన విషయాలను ఆయన వివరించారు. రాజ్యాంగాన్ని రచించడానికి అంబేద్కర్ చేసిన కృషిని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు.



అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమానంగా ఎదగడానికి రాజ్యాంగం వేదికగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, జిల్లా అధికారులు, ఎస్సీ సంఘం నాయకులు, చారువాక, కలెక్టరేట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్ నిర్మాణానికి ప్రభుత్వం కృషి

**బాపట్ల నవభూమి** విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తూనే వారి భవిష్యత్తు నిర్మాణానికి ప్రభుత్వం బాటలు వేస్తోందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపరు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిసెంబర్ 7వ తేదీన జిల్లాకు రానున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ముందస్తు సమావేశం మంగళవారం స్థానిక బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగింది.విద్యార్థుల స్థాయిని గుర్తించి మట్టిలోమాణిక్యాలను వెలికితీయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పిల్లలను సరిదిద్దడం, చైతన్య పరచడం, ఉన్నతంగా ఎదగడానికి అవకాశాలు కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. విద్యా రంగం బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పిల్లల భవిష్యత్తు నిర్మాణానికి పునాదులు వేసేలా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులు చదువులో ఎలా ఉన్నారో వారి స్థాయిని గుర్తించడం,... క్రమశిక్షణ, నైతిక ప్రవర్తన, మానసిక స్థితిని గుర్తించడానికే సమావేశాలను ప్రభుత్వం ప్రారంభిస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలలో అమలయ్యే విధానాలను గుర్తించి మరింత మెరుగ్గా రాష్ట్రంలోని విద్యా విధానం అమల్లోకి తెచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బాపట్ల జిల్లాలోని అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు డిసెంబర్ 7వ తేదీన జరుగుతాయన్నారు. 135 సంవత్సరాల చరిత్ర ఉన్న పాఠశాలలో జరిగే సమావేశానికి రాష్ట్ర ముఖ్రామంత్రి హాజరు కానున్నారని తెలిపారు. విద్యార్థులు పొరపాట్లు చేస్తే తల్లిదండ్రులే కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. వారి ఉన్నతమైన భవిష్యత్తుకు స్ఫూర్తినిచ్చేలా తల్లిదండ్రులే వారిని చైతన్య పరచాలన్నారు. విద్యా విధానంలో మార్పులు తెచ్చి, వారి భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం బంగారు బాటలు వేస్తోందన్నారు. ఉదయం 9 గంటలకు సమావేశం మొదలవుతుందని, విద్యార్థుల ప్రోగ్రెస్ పై చర్చ సాగుతుందన్నారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపడానికి ఇక్కడే చదివి విభిన్న రంగాలలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారిని ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. సమావేశానికి హాజరయ్యే తల్లులకు ముగ్గులు పోటీ నిర్వహిస్తామని, గంటలకు టగ్గాఫ్ వార్ పోటీలు జరుపుతామన్నారు. విజయతలైన తల్లిదండ్రులకు రాష్ట్ర ముఖ్యమంత్రి బహుమతులు అందజేస్తారన్నారు. తదుపరి సహపంక్తి భోజనంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు పాల్గొంటారని చెప్పారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. దేశాభివృద్ధికి విద్యార్థులే వెన్నెముక లాంటివారిని గుర్తించి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. జవాబుదారీతనంతో ఉపాధ్యాయులు పని చేయాలని, చక్కగా విద్యాబోధన అందించాలన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా మారతారని, అలాంటి వారిని చక్కగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందిస్తే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని సీఎం విశేషంగా కృషి చేస్తున్నారని వివరించారు. విద్యార్థుల జీవితాలకు మంచి మార్గం వేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. విద్యతోనే బాలల అభివృద్ధి జరుగుతుందన్నారు. నేపథ్యంలో విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. దేశ నిర్మాణం తరగతి గదిలోని ప్రారంభమవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం తెలిపారు. విద్యతోనే దేశం పురోభివృద్ధిలోకి పయనిస్తుందని నిరోపితమైన విషయాలను ఆయన ఉటంకించారు. 1889లో పాఠశాల ప్రారంభమైందన్నారు. ప్రస్తుతం ఈ




పాఠశాలలో 912 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. దేశంలో మేధావులు, శాస్త్రవేత్తలంతా పాఠశాలల్లో ఓనమాలు దిద్దిన వారేనని బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా చెప్పారు. పాఠశాలలో జరిగే తల్లిదండ్రుల సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు.విద్యతోనే భవిష్యత్తు అభివృద్ధి చెందుతుందని బెటర్ ఫర్ బాపట్ల అధ్యక్షుడు సాయిబాబా తెలిపారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులలో ఆరుగురు పద్మశ్రీ అవార్డులు పొందిన వారు, మరో ఆరుగురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఉన్నారని గుర్తు చేశారు. పూర్వ విద్యార్థులను ఆహ్వానించడం శుభపరిణామం అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.